R.No. M. 3152.

16 పేజీలు అణా

ప్రతిగ్రామం పత్రికల్తో నిండాలె. ప్రతిబక్కరు చదవు కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నంపెట్టేది నేను-

తిండిలేక పులుపుల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లంది చాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 11—6—37 | సంచిక 24

## ట్రంకు హత్యకేసు

—[*]—

### కుర్రా సూకరాజును ముక్కలుముక్కలుగా తరిగారు

ముద్దాయిలు (1) పిఠాపురం దివాన్ కోకా సుబ్బారావునాయుడుగారి అల్లుడు పాకల నారాయణస్వామినాయుడుగారు

(2) దివాను కూతురు, ఒకటవ ముద్దై భార్య సౌభాగ్యవతమ్మ,

(3) వారిగుమాస్తా సత్యనారాయణ శర్మ,

(4) దివాను కుమారుడు, కోకా శివనాథశాస్త్రి

—చత్రపురం డిస్ట్రిక్ట సెషన్సుకోర్టులో

రైలుగురిమీద కుర్రా సూకరాజును హత్య చేశారని నేరారోపణ:—

ఈ కేసులో 82 మంది సాక్షులు విచారించబడి, ముద్దాయిల స్టేటుమెంట్లుకూడా తీసుకోబడి కేసు జే 5 వ తేదికి వాయిదా వేయబడినది.

కేసు వివరాలు హత్యగావింపబడ్డ సూకరాజు భార్యగారి యిచ్చిన సాక్ష్యవాఙ్మూలం వల్ల తెలియగలదు.

#### సూకరాజు భార్యసాక్ష్యం.

నా భర్త పిఠాపురం యెస్టేటు దివాన్ గారి యింట్లో బంట్రోతుగా వుండేవాడు. దివాన్ గారి పెద్దకూతురు సౌభాగ్యవతమ్మగారికీ, మావారికీ సంబంధము కలిగిందని తెలిసి దివాన్ గారు మావారిని పిఠాపురంనుంచి కడియం పాకు బదిలీ చేశారు. ఈసందర్భములో సౌభాగ్యవతమ్మగారికి మావారికీ నడచిన ప్రేమలేఖలు తెచ్చాను (అవి మొదటి పర్యాయము కోర్టులో దాఖలుచేసింది) మావారు ఉద్యోగానికి రాజీనామా యిచ్చినారు. ఇది 18 యేండ్లక్రిందట జరిగింది. బట్టలుకుట్టేదుకాణమూ, బట్టల దుకాణమూ మావారు పెట్టుకొన్నారు. తర్వాత ఒకటిన్నర సంవత్సరాలకు సౌభాగ్యవతమ్మకు పెండ్లిఅయి బరంపురం వెళ్లిపోయింది. మళ్లీ 8 సంవత్సరాలక్రిందట సౌభాగ్యవతమ్మగారు భర్తతో సహా పిఠాపురంవచ్చి కాపురం ఉంటూవున్నారు. మారన్న అనేవాడు దివాన్ గారి వంటవాడుగా వుంటూవుండేవాడు. తమకు అప్పులున్నవనీ డబ్బుకావలెననీ మారన్న ద్వారా మావారికి సౌభాగ్యవతమ్మ వర్తమానాలు పంపించింది. ఆమె ఓ కిసం ... మాకయన డబ్బు ... అన్న ... వున్నవి. ముందుకు 3 వేల రూపాయలకు పయిగా మావారు ఆమెకిచ్చినారు. తిరిగి పయికము యిచ్చివేయమని కబురు చేశారు. నెలనెలా పది హేను లోఅంతో పంపుతానని ఆమె తిరిగి సమాధానము పంపుతూ వుండేది. చివరకు తామెవరో వ్యాజ్యములో దిక్కుపడ్డట్టూ. ఆవ్యాజ్యములో గెలిస్తే యిచ్చివేస్తామనీ ఆమె చెప్పింది. ఈ సంగ

చీట్లువ్రాస్తూవుండేది. చీట్లుతెచ్చే మారన్నను 4-వ ముద్దాయి భయపెట్టినందువల్ల తర్వాత చీట్లు మారన్న పేరున వ్రాయడం మొదలు పెట్టింది 4-వ ముద్దాయి ప్రాణభయము కలిగించేటట్లు ... మావారు డబ్బుయివ్వడము ... సరం వెళ్లిపోయినారు. "బరంపురం రావలసింది ... డబ్బు ఇచ్చివేస్తాము" అని ఆపుత్తరములో వుం... ని మావారు చెప్పినారు. కేసు వద్దులని చెప్పే ... ప్రతికిన్ని భయములేదని చెప్పి మావారు ఆదివారం బరంపురం వెళ్లినారు. బుధవారంనాడు 1-వ ముద్దాయి పిఠాపురం వచ్చాడు. మావారిని గురించి కబురుచేశాను. మావారు రాలే...

తులన్నీ నాభర్త నాతో చెప్పినాడు. మొదట మొదట నా ఆయనపేరనే సౌభాగ్యవతమ్మ

శాస్త్రిఅంటే 4-వ ముద్దాయి వచ్చాడని జవాబు పంపించినారు. మళ్లీ కబురుచేస్తే మావారు అసలు బరంపురమే రాలేదని కబురుపంపారు. శనివారం నాడు రాత్రి 4-వ ముద్దాయి, శాస్త్రి, మాయింటికి వచ్చినా దగ్గరవున్న ... యిచ్చి వేస్తే మాకురావలసిన డబ్బుఅంతా యిచ్చివేస్తామని, లేకుంటే కష్టమనీ అన్నాడు. మా ఆయన వచ్చినతర్వాత వస్తారు అని చెప్పాను. అందుకు ఆయన బెదిరించి వెళ్లిపోయినాడు."

తర్వాత అనుమానంవేసి వీరమ్మ స్వయంగా బరంపురం బయలుదేరి వెళ్లినట్లు దారిలో తనభర్త హత్య అయిపోయినట్టు తెలుసుకొన్నట్లున్నూ ఫోటోగ్రాఫును బట్టి తనభర్తశవము అని గుర్తుపట్టినట్లు చెప్పింది.

## దౌర్భాగ్యపురైతు భయానక దృశ్యం



అటు ఋణబాధ, ఇటు ప్రభుత్వపుపన్నులవేధ ఎలాభరించేదిరా దేముడా!

దీనికి బోర్డు ప్రెసిడెంటు ఆర్డరులో ప్రాపినసంది కాబోలు!

* * *

ఆర్యవైశ్య కోమట్లు రెడ్డిగారి పట్టీమీద చందా వేయకుండా తామే బీదలకు అన్నదాన కార్యాన్ని నెత్తినపెట్టుకోవడానికి కారణం రెడ్డిగారియందుండే నమ్మకంచేతనే నంటారా!

* * *

ప్రభుభక్తి పరాయణతను ఋజువుచేసుకోవడానికి మార్గాంతరంలేక కోమట్లు ప్రత్యేక సమారాధనకు గడంగితే దాన్ని చెడపడానికికూడ కొన్నిప్రయత్నాలు జరిగాయటే! నమ్మి యితర్ల చేతికి చందాలు యివ్వలేమని చెప్పడానికి గుండె లేక నేననుకుంటూ ప్రత్యేక ప్రాశాపత్యం పెట్టుకోవడం. ఔను! పలుకుబడి గల్లవార్ని తిరస్కరిస్తే ఇక నిద్దరలేచిందిమొదలు అన్నీ చిక్కులేగా!

* * *

మొత్తంమీద కారోనేషన్ పేరుతో హిందూదేశంలో చాలామంది పల్లీలు లవుడు బోర్కా రన్నమాట.

—పౌరుడు.

## ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం

### కార్యనిర్వాహకవర్గ సమావేశం.

11—6—1937 వ తారీఖున సాయంకాలము 6 గంటలకు నిడుబ్రోలులో రైతాంగ విద్యాలయమందు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశమగును. గాన సభ్యులెల్లరు తప్పక రావలయును. ఇదియే నోటీసుగా భావించి తప్పక రావలయును.

ఎజండా

1. జమాఖర్చుల పరిశీలించుట.
2. కార్యదర్శి సాంవత్సరిక నివేదికపై చర్చ.
3. మహాసభ యేర్పాట్లునుగూర్చి.
4. కొత్తపట్నం రాజకీయ పాఠశాలపై ప్రభుత్వ నిర్బంధమునుగూర్చి.
5. కార్యదర్శి ప్రవేశపెట్టు ఇతర విషయాలు.

ఇట్లు,
చలసాని వాసుదేవరావు,
పక్షాన కార్యదర్శి.
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

పిల్లలను అపహరించినందుకు ... 43 మంది శిక్షింపబడిరి. ... 20 సంవత్సరములు ... కిలదు.

## కనిగిరి వింతలు—విశేషాలు.

పట్టాభిషేకోత్సవ సందర్భంలో 15 వందల మందికి బి. మాలకొండారెడ్డిగారు అన్నదానం చేశారని జస్టిసు గెజెటు ప్రకటించింది. 18 రూపాయల పట్టీతో పదిహేనువందలమందికెట్లా భోజనం పెట్టగాలో జేముడికే తెలియాలి. బహుశా ఆర్యవైశ్యులుచేసిన అన్నదానాన్ని రెడ్డిగారి ఖాతాన జమకట్టించారు కాబోలు!

* * *

ఆ యధికారి ఓపెన్ కోర్టులో ఆదినారాయణ శెట్టిగారి పేరెత్తి అనవసరంగా దూషించాడట

## పెద్దాపురం తాలూకా రైతు మహాసభ.

సభాప్రారంభకులు
మాదిన సుబ్బారావుగారు,

సభాధ్యక్షులు
ముళ్ళపూడి పళ్ళంరాజుగారు.

పెద్దాపురంతాలూకా రైతుమహాసభ 4-6-37 తేది పెద్దాపురం ఆర్యవైశ్య సత్రంలో సమావేశంకాబడినది.

సభాప్రారంభోత్సవం జరిపిన మాదిన సుబ్బారావుగారి ఉపన్యాసం భాగం:—

రైతుకష్ట నివారణలకొరకు, రైతుల ఆర్థికాభివృద్ధి కొరకు రైతుసంఘములుండుట ముఖ్య అవసరము. కార్మిక - కర్షకుల హక్కుల పోరాటానికి గ్రామ, ఫిర్కా, తాలూకా, జిల్లా రాష్ట్ర, అఖిలభారత రైతుసంఘాలను స్థాపించాలను. మహాసభలు జరపాలె. రైతుదినోత్సవయాత్రలు సాగించాలె. కాంగ్రెసు సంఘాలుండగా ప్రత్యేక రైతుసంఘాలు అవసరంలేదను వాదం సరిగాదు. రెండు ఉద్యమాలను నడుపువారు స్వార్థత్యాగులైనను, రైతులు తమ ప్రత్యేక విషయాలుగూర్చి ఆందోళన చేయాలంటే తప్పక రైతుసంఘాలుండి తీరాలె. కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చినాకూడా యీ సంఘాలువుండి తీరాలె. డాక్టరు పట్టాభిగారి వాదాన్ని నేనొప్పుకోను. రైతులెల్లరు ప్రతిచోట సంఘాలను స్థాపించి, రైతు ఉద్యమాన్ని బలపర్చవలె. కిర్లంపూడి, కాట్రావులపల్లి, పిఠాపురం మొదలగు ఎస్టేట్లలోనున్న రు 1 కి రు 40/- రు 60 లపన్ను ఘోరం. వారికెత్తనందారులు చేసే దుండగాలు, అన్యాయపు కేసులు, అబద్ధపుసాక్ష్యాలు, చాలా అన్యాయం. కొత్తపట్నం లాఠీచార్జి చాలఅక్రమం. నడమంత్రపు మంత్రుల 9 మాసాల కార్యక్రమం నమ్మకూడనిది. ప్రజాసామాన్యానికి కూడు, గుడ్డ, నివాసాన్ని జూచి భయపడవలసిన అవసరంలేదు.

అధ్యక్షులు పళ్ళంరాజుగారి
ఉపన్యాససారం.

గవర్నమెంటుకంటే జమీందారీలలో పన్నులెక్కువగానున్నవి. రైతులు శిస్తుదురవస్థలు తొలగించుకోవాలంటే రైతుసంఘాలు స్థాపించుకొని వాటిద్వారా తమప్రాతినిధ్యము అన్నిటిలో వుండేటట్లు చూచుకొని, తమహక్కులకై పోరాడవలె. రైతుసంఘాలు ప్రభుత్వంలో అవసరమైన పనులు తీర్చుకోటానికి, కాంగ్రెసుసంస్థ రాజకీయ స్వాతంత్రం సంపాయించటానికి కృషిచేస్తూయున్నవి. రైతుసంఘాలు తాత్కాలికబాధా నివారణలకవసరం. రైతుసంఘాలు రాజకీయంగా కాంగ్రెసును బలపర్చవలె. నిజమైన సేద్యంచేసేవాడే రైతుగా భావించాలి. రైతుకుటుంబ పోషణానికి కావలసినభూమిపై శిస్తు విధించరాదు. మంత్రులు బడ్జెట్ లేక శిస్తు [illegible] కట్టి ప్రకటించారు. సోషలిజం అంటే భయపడవలసిన అవసరంలేదు. కాని యిది [illegible] కలసి [illegible] యీ సామ్యవాదం [illegible]. కొత్తపట్నం లాఠీచార్జి అక్రమంగా జరిపిరి. జైలులోవున్న [illegible]శ్వరరావుగారి వీపుమీద దెబ్బలను స్వయముగా చూచినని చెప్పిరి.

---

## వెంకటగిరి చిరుతపులి.

పశువులమీదేగాదు
మనుష్యులమీదకూడా.

చిరుతపులి పాలెంకోట ప్రాంతం అడివిలో వుండి పశువులను సంహరిస్తున్నది. ఇప్పటికి ఆరు నేడు పశువులను ఆహారితీర్కొన్నది. రాత్రిపూట గ్రామసమీపాల్లో గ్రామాల్లో సంచరిస్తూన్నది. దీనిభయానికి పశువులను కొట్టాల్లోనుండి బైటకోలదానికే భయపడిపోతున్నారు.

పశువులమీదకే గాక మనుష్యుల మీదకుకూడ హుంకరిస్తున్నది. ఈమధ్య పాలెంకోట శెట్టివాడొకడు మొక్కలపాటికి పోయివస్తుంటే పొటిపూటే అడ్డగించింది. అక్కడుండే మామిడితోపు కావలివాడు పరుగెత్తగా వెళ్లిపోయింది. తిర్గంపాడు యానాదికి పుట్టంపోలుగాడు పట్టపగలు అడవిలో పోతుండగా తిర్గంపాటికి పడమర మైలు దూరంలో వీడిమీదబడి గోళ్ళతో కొట్టింది. వీడు పెద్దగా అరవగా వదిలిపెట్టి వెళ్ళిపోయింది. చెలికంపాటి గొల్లవాడినొకడిని యిట్లే కొట్టింది. బలమైన గాయములని వినికిడి.

ఈవిధంగా దీనిబాధ హెచ్చుగాఉంది. దీనికి రాజాగారు అనుమతిచ్చారా అని అనుమానంగా ఉంది. లేకపోతే యిన్నాళ్ళే వెంకటగిరి ప్రిన్సుగారి భయమన్నాలేక ఇంతవిచ్చలవిడిగా సంచరిస్తుందా? ఈమధ్య వెంకటగిరిప్రిన్సుగారు వేటకొచ్చినప్పుడు యీవృత్తాంతం నివేదించగా యితర కారణాలుచెప్పి తప్పుకొన్నాడట. ఇంతకుముందెప్పుడైనా యింతమాత్రపుపోరిడి వచ్చిందంటే ఇక నిద్రాహారాలుంటవా దాన్ని సంహరించేదాక. సంస్థానానికి ఓట్లివ్వలేదనే ఆక్రోశం పూర్తిగా ఉంది యీ చిరుతపులికికూడ.

ఆ ఊ అంటే రైతులమీద చీటికిమాటికి కేసులుపెట్టి దుంపతెంచే పోలీసుదొరతనమువారైనా తక్షణం యీ చిరుతను సంహరించి పశునష్టాన్ని, రైతుభయాన్ని, తీర్తురని ప్రార్థన.

— ఒక రైతు

---

## విండ్సరు ప్రభుపు వివాహము

నిరాడంబరముగ ఫ్రాన్సులో జరిగెను

రవిఅస్తమించని బ్రిటిషు సామ్రాజ్యమునకు స్వాధీశ్వరుడుగయుండి, అతివైభవముగ జరుగవలసిన విండ్సరుప్రభువు వివాహము ఫ్రాన్సుదేశంలో నిరాడంబరముగ యీనెల 3 తేదిన జరిగెను. ఫ్రాన్సుదేశపు సంప్రదాయమునసరించి విండ్సరుప్రభువు సింప్సనుసతిగాగలు మాంట్సు నగరపు మేయరు ఎదుట తమవివాహమును రిజిస్టరు చేసుకొనిరి. భార్యను సంరక్షించుటకును విండ్సరుప్రభువు మేయరుముందర అంగీకరించెను. సింప్సనుసతి గద్గదస్వరముతో భర్తయెడల విధేయతతో వుంట తనధర్మమని అంగీకరించెను. పిమ్మట యిరువురు రిజిస్టరులో సంతకములు చేసిరి. విండ్సరుప్రభువు సాక్షి మేజరు మెట్ కాఫ్ గారు. సింప్సనుసతిసాక్షి హర్మనురోజర్సుగారు.

తాను ప్రేమించి స్త్రీని వివాహమాడుటకు బ్రిటిషుపార్లమెంటు వారు అంగీకరించకపోవుటవలన, విండ్సరుప్రభువు బ్రిటిషురాజ్యమును పరిత్యజించి ఫ్రాన్సులో నిరాడంబరముగ యీవివాహము జరుపుకొనుటుల యేర్పడెను. ఔరా ప్రేమ మహిమ!

---


## శ్రేష్ఠమైన సిల్కులు.

అందమైన సిల్కు వస్త్రంగులు:— చాల నాజూకుగాను, చిన్నవలె తేలుపుగానువుండి చాలకాలము ఉపయోగపడును. 9 గజముల పొడవు 27 అం॥ వెడల్పు. పురుషులకు 8 వస్త్రలకుగాని, స్త్రీలకు 6 జాకెట్లకుగాని సరిపోవును. రు. 6—8—0. రెండవరకము రు. 4—6—0 మూడవరకం 3—8—0. పోస్టుఛార్జీలతోచేరి.

అద్దాల చీరలు:— అందమైన వివిధరంగులు కలిగి కంటి కింపుగనుండును. చాకు నాటికి నూరు గ్యారంటీ, 45 అంగుళములు వెడల్పులో 7, 8, 9, 10 గజములు పొడవును. ధర రు. 4-6-0, 5-0-0, 5-10-0, 6-4-0. పోస్టేజతోచేరి.

లేడీ వెల్లింగ్డనుగారు మాసిల్కులను కొని చాల ఆనందముచెందిరి. మా సిల్కుల శ్రేష్ఠతను చూచిన ఆశ్చర్యము చెందెదరు.

కొన్నవస్తువులు తృప్తిగలేనిచో డబ్బు వాపసు చేయబడును.

నేషనల్ ఉలన్ అండ్ సిల్కు మిల్స్ లిమిటెడ్ - లూధియానా

## సమస్త గ్రంథములు

సంస్కృతము (నాగరి, తెలుగు)

ఆంధ్రము

హిందీ

ఇంగ్లీషు భాషలలోను,

కాలేజి స్కూలు టెక్స్టుబుక్కులును,

అన్నివిధములైన స్టేషనరీ వస్తువులును,


లోకధరలకు మాయొద్ద దొరకును.

—విద్యార్థులకు మంచి అవకాశము.

నాథం అండ్ మూర్తి

బుక్ సెల్లర్సు

ట్రంకురోడ్డు, నెల్లూరు.



DENTAL HOSPITAL
Trunk Road, Nellore.

దంత చికిత్సాలయము

ట్రంకురోడ్డు, నెల్లూరు.

పండ్లు మానవసౌందర్యమునకు ముఖ్యమైనది. కావున శుభ్రముగా నుంచుకొనుడు! పండ్లను పరీక్షించుటకును, శుభ్రపరచుటకును, కొత్త పండ్లుకట్టుటకు, సవిధమైన పళ్లనొప్పులను కుదుర్చుటకును ప్రఖ్యాతిచెందినవారు.

సలహాయిచ్చు కాలము:— ఉదయం 7-30 నుండి సా॥ 5-30 వరకు

డాక్టర్ ఎ. తంబూ, పండ్లవైద్యులు.

## స్టౌ బీడీ




ఒకసారి కాల్చి, పొగాకుయందలి సువాసన గమనించుడు.

# కొత్తపట్నం లాటీచార్జీ

—[•]—

## కాంగ్రెసు విచారణ సంఘమువారి నివేదిక

కొత్తపట్నం వేసంగి పాఠశాల (మొయినింగు క్యాంపు) అక్రమసంఘము లుగ ప్రభుత్వమువారిచే నిషేధింపబడుటయు, 60 మంది విద్యార్థులు గతనెల 21 తేదిన ప్రభుత్వమువారి ఉత్తర్వును ఉల్లంఘించినందులకు లాటీచార్జి,అరెస్టు చేయబడిన వివరములనుగూర్చి విచారణజరిపి రిపోర్టు తయారు చేయుటకై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రెసిడెంటుగారిచే నియమింపబడిన విచారణ సంఘమువారి నివేదికయందు క్రిందివిషయములు కలవు. సంఘసభ్యులు (1) ఎం. కాళిదాసుపంతులు బి. ఎ. బి. ఎల్. అడ్వకేటు, బాపట్ల, (2) పి. బుచ్చపనాయుడు బి. ఎ., బి. ఎల్., యం. యల్. ఎ., ఒంగోలు, (3) కే వెంకటరెడ్డి బి. ఎ., బి. ఎల్., ఎం. ఎల్ ఎ. గుంటూరు.

నివేదికలోని కొన్ని విషయాలు

మొత్తం 60 మంది సాక్షులను విచారించితిమి. 40 మంది ప్రమాణపూర్వకముగా సాక్ష్యమిచ్చిరి. సాక్ష్యమిచ్చినవారిలో వర్తకులు, భూస్వాములు, విద్యార్థులు, న్యాయవాదులు, పొలములలో పనిచేయు కూలీలు, చేపలుపట్టువారు మొదలగువారు వున్నారు.

21 తేది ఉదయం పోలీసువారు కొత్తపట్నం వచ్చునప్పటికి సత్రము అరుగుమీద 7 గురు విద్యార్థినులు 50 మంది విద్యార్థులు కూర్చొనియుండిరి. ఉపన్యాసములు జరుగుచుండెను. పోలీసు ఇన్స్పెక్టరు యీవిద్యార్థులను ఒకరి తరువాత నొకరిని అరుగుమీదనుండి క్రిందకులాగి కొట్టెను. తరువాత 50 గజముల దూరమునవున్న పోలీసు లారీనద్దకు యీడ్చుకొనిపోయిరి.

సబ్ యిన్స్పెక్టరు ఒక్కొక్కరిని అరుగుమీదనుండి క్రిందికిలాగి సార్జంటుకు వశపరచెను. ఆ సార్జంటు ఆవిద్యార్థి తల, ముఖము, రొమ్ము, వీపుమీద గట్టిదెబ్బలనుకొట్టి మరొక పోలీసు ఉద్యోగికి వశపరచెను. ఇతను మరల పిడికిటితోను, కర్రతోను, కొట్టి చివరకు లారీనద్దకు నెంటివేసెను. ఈ విధముగ 15 మందిని అరెస్టుచేసి లారీలో పడవేసిన తరువాతకూడ అప్పుడు పిరచిన సిపాయిచుట్టు ... లతో మరలకొట్టిరి. ఈ 15 మందిలోని కామేశ్వరరావు, అల్లూరి సత్యనారాయణరాజు, రాజేశ్వరరావు, రామారావు, కోడినరసింహం, బి. శంకరయ్య, సి. క్రిష్ణస్వామిగారలకు 8 మందికి బలమైన దెబ్బలు తగిలినవి. ఆదెబ్బల వివరములు:—

(1) ఎ. కామేశ్వరరావు:—తలమీద పిడికిటిపోటు కాళ్లమీద కర్రదెబ్బలు.

(2) ఎ. సత్యనారాయణరాజు:— రొమ్ము, వీపు, ముఖముమీద పిడికిటిపోట్లు, రొమ్ముమీద గుండెకు సమీపమున బాటను పోటు.

(3) కే. రామారావు బి. ఏ:— ముక్కుమీద పిడికిటిదెబ్బ తగులుటవలన ముక్కులోనుండి నెత్తురు విశేషముగ కారెను.

(4) రాజేశ్వరరావు:— పెదవిమీద దెబ్బతగిలి రక్తము కారెను.

(5) కోడినరసింహం:— కంటికి దెబ్బ తగిలి రక్తముకారెను.

(6) మయిలవరపు రామారావు:— నడుమునకు దెబ్బతగిలినది.

(1) బి. శంకరయ్య:— దేహమునిండ దెబ్బలు తగిలినందున జ్వరము చాల హెచ్చుగావచ్చినది. ఆసుపత్రిలో చేర్చుకొనబడి చికిత్సపొందుతున్నాడు.

(8) సి. కృష్ణస్వామి:— ఇతను కూడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

వీరికీవిధముగు దెబ్బలు తగిలినటుల ఒంగోలు గవర్నమెంటు ఆసుపత్రి రిజిస్టరులలో వ్రాయబడినటుల తెలిసినది.

సమ్మరు స్కూలుతో సంబంధముగల 15 మందిని మాత్రమే కాకుండ చూడవచ్చిన వారిలో పేకుదస్తగిరి, పచ్చిసెట్టి కృష్ణయ్య, పి. బాలకోటయ్య గార్లనుకూడ పోలీసువారు బలముగా కొట్టిరనికూడ సాక్ష్యమువలన తెలియుచున్నది. నిరపరాధులగు విద్యార్థులను పోలీసువారు కొట్టుచుండగా చూచి "అయ్యో ఎంతఘోరము" అని వీరని నందులకట కొట్టబడినది. పిడికిళ్ల గుద్దులు లాఠీల దెబ్బలు యీ రెండుపద్ధతులను పోలీసువారు అవలంబించిరి.

ప్రభుత్వమువారు చేసిన 25-5-37 తేది ప్రకటనలో పోలీసువారు అరెస్టు చేయబోయినపుడు విద్యార్థులు వారి నెదిరించి యుండిరి అని కలదు. అరెస్టు చేయబడినవారిలో ఒక్కరుగూడ పోలీసువారిని ఎదిరించలేదని సాక్ష్యమువలన తెలియుచున్నది. పోలీసువారు నిష్కారణముగ కొట్టుటయేగాక, కొట్టవలెనని అంతకు పూర్వమే నిశ్చయించుకొని బుద్ధిపూర్వకముగ నే కొట్టిరనియు, అరెస్టుచేయగా తిరుగబడిరను కల్పన యిట్లు వల చేయబడినదనియునుగూడ సాక్ష్యమువలన తెలియుచున్నది.

కొత్తపట్నమునకు 10 మైళ్ల దూరములో ఉన్న ఒంగోలుకు ఏడుగురు స్త్రీలను మధ్యాహ్నము 12 గంటలపుడు నుర్భరమగు ఎండలో పైకప్పులేని లారీలో తీసుకొనివెళ్లిరి. 45 మందిని ఆఎండలో 4 మైళ్లు నడపించిరి.

కామేశ్వరరావుగారిని ఒంగోలు సబ్ జైలులో వుంచిన పిమ్మటకూడ ఒక పోలీసుజవాను అతని మెడమీదను భుజములమీదను పిడికిళ్లతోగుద్దెనని యు, లాటీతో కొట్టెననియు, సాక్షులు చెప్పిరి. వీపుమీద లాటీ దెబ్బలు తట్లు స్పష్టముగా కనపడినవని అతనిని చూచిన విచారణ సంఘసభ్యులలో నొకరును ఇతర సాక్షులును తెలిపిరి.

ఒంగోలు సబ్ మెజిస్ట్రేటుకోర్టు వసారాలో గుంటూరుజిల్లా కాంగ్రెసుసంఘాధ్యక్షుడు గౌస్ బేగు సాహెబుగారును, వెనుక కార్యదర్శిగవుండిన మంతెన వెంకటరాజుగారును, నేతిచలపతిరావు గారును, నిలచియుండగా, నెం 842 రు పోలీసుజవాను నిష్కారణముగ సాహెబు, రాజుగార్ల మెడలకు చుట్టుకొనిన గుడ్డలను పట్టుకొని లాగెననియును, సాహెబుగారి గడ్డముక్రిందను, రాజుగారి రొమ్ముమీదను కొట్టెననియు, తెలియుచున్నది. ఇందువలన ఆరోజున పోలీసువారు దురాగ్రహావస్థలై యుండిరనియు తెలియుచున్నది. లా ఆర్డరులను కాపాడుటకు బాధ్యులగు పోలీసువారు ఆనాడు లా ఆర్డరులను తిరస్కరించిరని కూడ స్పష్టమగుచున్నది.

దెబ్బలుతిన్నవారిలో కొందరికి చాల ప్రమాదకరమైన దెబ్బలుకూడ తగిలినవి. అల్లూరు సత్యనారాయణగారికి గుండె సమీపమున దెబ్బను నిపుణులు వెంటనే పరీక్షచేయనిచో ప్రాణాపాయము కూడ కలుగవచ్చునని మా అభిప్రాయము.

21 తేది కొత్తపట్నంలో లాటీచార్జి జరిగినదనియే మానిర్ణయము. అరెస్టు చేయబడినవారిని చూచుటకు వచ్చిన వారిపై గూడ లాటీచార్జి గావించబడెను. అందువలన వారికి దెబ్బలు తగిలినవి. ఈ కేసులో వీరిని అరెస్టుచేయు నిమిత్తము పోలీసువారేవిధమైన దౌర్జన్యమును ఉపయోగించుటయు గూడ కేవలము అనవసరమనియే మేమభిప్రాయపడుచున్నాము.

## దివి తా॥ రైతుసంఘ సమావేశం.

17-6-37 తేది మంగళ్వారం పగలు 3½ గంటకు చల్లపల్లి లోకల్ ఫండు సత్రంలో సాధారణసంఘ సభ్యుల అవసర సమావేశం జరుగునుగాన సభ్యులెల్లరు రా ప్రార్థితులు.

చర్చనీయాంశములు.

(1) ఆయకట్టు సమస్య.
(2) దివి సీమ సంతార కార్యక్రమం.
(3) రైతు మహాసభల ఐమాఖర్చు ఆమోదించుట.
(4) తాలూకా సంఘమునకు కారు కొనుట.
(5) సంఘమునకు ప్రచారం నడిపించుట.
(6) ఇతర అవసర విషయాలు.

ఘంటశాల | గొర్రెపాటి వెంకటసుబ్బయ్య
9—6—37. | ప్రధాన కార్యదర్శి.


National Indian Life Insurance Co. Ltd

Managing Agents:— MARTIN & CO., 12, Mission Row, CALCUTTA.

RESULT OF 1935 VALUATION.

Reversionery Bonus of Rs. 62—8 per Rs. 1,000 for the Quinquennium 1930—34.

On all with Profit Policies in full force on 31st December, 1934.

INTERIM BONUSES ALSO DECLARED.

In thirty years of efficient and honest service of the Company has attained an outstanding position amongst Insurance Companies in India.

Total Assurances in force about Rs. 2,00,00,000
Annual Premium Income over Rs. 10,00,000

YOUR future is SAFE with the *National Indian Life Insurance Co., Ltd.,*

For particulars apply:— T. V. RAGHAVIAH *Secretary.*

(Madras Branch Including Native State) 334, Thambuchetty St, MADRAS.

